## దేవుడు కష్టమును ముళ్లను చెమటను పురుషాధికారమును అనమతింప కోరుచున్నాడా?

లేదు! అయితే ఆదికాండము 3:16-19లో దేవుడెందుకు ఇలా ఆజ్ఞాపించాడు?

**Key Term**

יִמְשָׁל

***yimshal* - he will rule**

"..అతడు నిన్ను ఏలును...ప్రయాసముతోనే నీవు బ్రతుకు దినములన్నియు
దాని పంట తిందువు. అది ముండ్ల తుప్పలను గచ్చపొదలను నీకు మొలిపించును.
నీవు నేలకు చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు"

**దేవుడు ఒక పరిస్తితిని అనుమతిస్తే, అది ఎప్పుడు అలా వుండాలని కోరుకుంటాడా?**
దేవుడు లోకాన్ని సంపూర్ణ ఐక్యతతో సృష్టించాడు (ఆదికాండము 1-2). ఆదికాండము మూడవ అధ్యాయం పతనమును గూర్చిన అత్యంత విషాధకరమైన కథను వివరిస్తుంది. పాపము దేవుని సృష్టిని వరించి ఆయన బిడ్డలలో భయాన్ని అవమానాన్ని పాపస్వభావాన్ని తీసుకొచ్చింది. పతనమైన మానవ ప్రపంచము ఇక ఎన్నడూ దేవుని స్వారూప్యతను ప్రతిఫలింపనియ్యదు.

## సూచించుటా లేక వివరించుటా?

**ఆదికాండము 3వ అధ్యాయంలో బయలుపరచబడినది ప్రజలపట్ల దేవునికున్న ఉద్దేశమా? లేక పాపముయొక్క ప్రతిఫలమా?**

ఆదికాండము 3:14-19లో దేవుడు అనేక విషయాలు ప్రకటించాడు. అయితే అవి ఎందునిమిత్తమో ఒకసారి పరిశీలిద్దాం. ఇక్కడ దేవుడు సూచించుచున్నది తాను కోరుకున్న లోకమును గూర్చియా? లేక పతనమైన లోకముపైకి వచ్చిన ప్రతిఫలమును గూర్చియా? ఉదహరణకి.:

- ముళ్లు మరియు ముళ్లచెట్లు -

దేవుడు ముళ్లను కోరుతున్నాడా లేక వేదనలనుగూర్చి వర్ణిస్తున్నాడా?

- నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు -

దేవుడు కోరుచున్నది చెమటనా లేక శ్రమనుగూర్చి వర్ణిస్తున్నాడా?